
# సరిపెడదాం...!

కె. విజయపద్మజ



అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడు తన లేత ఎరుపుదనంతో పరిసరాలను వింత అందంతో మెరిపింప చేస్తున్నాడు. ఆ లేత కిరణాలు ఒంటికి చిరుచల్లగా, చిరు వెచ్చగా తగులుతూ శరీరాన్ని గమ్మత్తైన మత్తులో ముంచుతున్నాయి. ఆ అనుభవం మనస్సును అలౌకికమైన ఆనందంలో ఓలలాడిస్తోంది.

జీవితంలోని కష్టాలను, సుఖాలను, దుఃఖాన్ని, ఆనందాన్ని ఆ కాసేపు మరచిపోయి, ఆ అనుభవాన్ని ఆస్వాదించడం అంటే ఇందుమతికి ఎంతో ఇష్టం. ఎంత బిజీగా ఉన్నా ఆ సమయాన్ని మాత్రం ఏ రోజూ మిస్ అవదు. ప్రకృతి ఎన్నో సహజమైన అందాలను, ఆనందాలను మనిషికి అందిస్తుంది. కాని అవి మనసారా అందుకోవటానికి నేటి ఆధునిక మానవునికి చేతిలో సమయం మిగలటం లేదు. కృత్రిమ అందాలకు వెంపర్లాడడం ఇప్పటి ఫ్యాషన్.

మామిడి చెట్టు మీద ఏదో పక్షి గూడు కట్టి పిల్లల్ని పొదిగినట్టుంది. ప్రభాత వేళయింది, అన్న సూచనగా పక్షి పిల్లలు కిక్కిక్కిక్కి అని అరుస్తున్నాయి. ఎక్కడో కోడి 'కొక్కొరొకో' అంటూ కూత వేస్తుండడంతో ఈ లోకంలోకి వచ్చిన ఇందుమతి చీపురు అందుకొని వాకిలి చిమ్మటం ప్రారంభించింది.

వేళ ఆరు అయిందన్నట్లుగా ఎవరింట్లోనో మ్యూజికల్ గడియారం సుమధురంగా మ్రోగుతోంది. పాలపేకెట్ తీసుకోవటానికి గేటు దగ్గరికి వచ్చిన ఎదురింటావిడ, "ఏం వదినగారూ, కోడలు వచ్చినా మీకు ఏ పనులూ తప్పినట్టు లేదే..." అంటూ స్వల్పంగా దీర్ఘం తీసింది.

సానుభూతికీ, వ్యంగ్యానికీ చెందీ చెందనట్టుగా ఉన్న, జవాబు తెలిసీ కావాలని అడిగినట్టున్న ఆ ప్రశ్నలో వ్యంగ్యం పాలు ఎక్కువగా వినిపించింది ఇందుమతికి.

"అబ్బే, అదేం లేదు వదినా, కొత్తగా పెళ్ళయిన వాళ్ళు కదా, కొన్నాళ్ళయినా ఈ జంఝాటలన్నీ ఎందుకని నేనే వద్దంటున్నాను." ఈ మధ్య చాలా మందికి ఇస్తున్న జవాబునే ఇచ్చింది.

"ఏమైనా నీలాంటి అత్తగారు దొరకడం మీ కోడలి అదృష్టం వదినా, మాలతికీ, మీ అబ్బాయికి ఒకేసారి కదా పెళ్ళయింది. మా వియ్యపురాలు ఇంటి చాకిరీ అంతా మాలతి నెత్తి మీద కుమ్మరించి

దర్జాగా కూర్చొని ఆజ్ఞలు జారీ చేస్తుందనుకో. అయినా కోడలొచ్చాక తప్పుతుందా! సంవత్సరం కావస్తున్నా క్రొత్తగా పెళ్ళయిన వాళ్ళు అంటూ నెత్తికెక్కించుకుంటుంటే, ఇక చివరి వరకూ నీకు వాళ్ళ క్రింద చేయడం తప్పదేమో ఆలోచించుకో" ఆమె మాటల్లో కూతురి గురించిన బాధో, ఇందుమతికి వెక్కిరింపో అర్థం కాకుండానే, "అయినా నీ కోడలు, నీ ఇష్టం, మధ్యలో నాకెందుకు? ఏదో మాట వరసకన్నాను. పట్టించుకోకు వదినా, వస్తాను" అంటూ కొసమెరుపును జోడించి, పాల పేకెట్‌ని పట్టుకుని లోనికి నిష్క్రమించిందా ఇల్లాలు.

ఇందుమతికి మనస్సంతా చేదు తిన్నట్లుగా అయిపోయింది. ఎంత సరి పెట్టుకుందామన్నా ఈ మధ్య కోడలి ప్రవర్తన ముల్లు గుచ్చినట్లుగా ఉంటుంది. అది రాను రాను మరీ శృతి మించుతున్నట్లుగా అన్పిస్తోంది. కోడలి ప్రతి మాటకూ వత్తాసు పలుకుతున్న కొడుకు ప్రవర్తన మరీ మనస్తాపం కలిగిస్తోంది. భర్తకు చెప్తే నీవన్నీ భ్రమలు, కొత్త కదా! రాను రాను వాళ్ళే తెలుసుకుంటారు అంటూ కొట్టి పారేస్తున్నారు. కాని కొడుకు, కోడలి ప్రవర్తన ఇదీ అని పైకి చెప్పుకోలేని మధనాన్ని కలిగిస్తుంది. ఇరుగు పొరుగు వారి మాటలు అగ్నికి ఆజ్యం తోడైనట్లుగా భగ్గుమనిపిస్తున్నాయి.

ఇందుమతి, మూర్తి ఇద్దరూ మధ్య తరగతి కుటుంబాల నుండి వచ్చిన వారే. అందువలన వాళ్ళిద్దరికీ మధ్య తరగతి ఫేమిలీస్‌లో వచ్చే ఇబ్బందులన్నీ అనుభవమే. వీలయినంత వరకు తామిద్దరూ భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందుల్నైనా అధిగమించాలనే ఉద్దేశ్యంతో పెళ్ళయిన కొత్తలోనే భవిష్యత్తు ప్రణాళిక వేసుకున్నారు. అందులో ముఖ్యమైనది, పరిమిత సంతానం, అందుకే సుధీర్ పుట్టాక, ఆడపిల్ల కావాలని ఎంతగా ఉన్నా, సుధీర్‌తోనే సరి పెట్టుకున్నారు. ఒక్కగానొక్క కొడుకు కావటంతో ఎంతో ముద్దుగా పెంచారు. ఎంతగా ముద్దు చేసినా, దానికి క్రమ శిక్షణ కూడా తోడవడంతో, చదువులోనూ, ప్రవర్తనలోనూ అందరి మన్ననలందుకున్నాడు. తమ పిల్లలకు క్రమ శిక్షణ గూర్చి బోధించేటపుడు చుట్టు పక్కల వారు తప్పకుండా సుధీర్ పేరు ఉదహరిస్తుండేవారు. ఏ తల్లిదండ్రులకైనా అంతకంటే గర్వకారణం మరొకటి లేదు కదా! అనుకొని లోలోన మురిసి పోతుండే వారాదంపతులు.

సుధీర్ మెరిట్ స్టూడెంటు అవటంతో ఐఐటిలో సులభంగానే సీటు సంపాదించుకున్నాడు. ఆ తరువాత ఉన్న ఊళ్ళోనే ఉద్యోగం రావటంతో ఇందుమతి మూర్తిలు ఎంతగానో ఆనందించారు. ఒక్కగానొక్క కొడుకు కళ్ళెదురుగానే ఉంటాడని మురిసిపోయారు. ఇక మూర్తి కూడా అంచెలంచెలుగా ప్రమోషన్లతో సెక్షన్ ఆఫీసరు దాకా ఎదిగాడు. స్వంత ఇల్లు కట్టుకొని స్థిరపడ్డాక ఇక కొడుక్కి పెళ్ళి చేయాలని సంబంధాల గురించి తెలిసిన వారందరికీ చెప్పారు. యోగ్యుడైన, అందమైన అబ్బాయికి పెళ్ళి సంబంధాలకేం కొరత? చెప్పడమే తడవు. తామర తంపరగా వచ్చి పడ్డాయి. ఆర్థికంగా తమకంటే ఎన్నో రెట్లు ఉన్నతంగా ఉన్న వాళ్ళు కూడా పిల్లనిస్తామని వచ్చారు. ముందు ఇందుమతి, మూర్తిలు కొన్ని చూసి వచ్చారు. ఏది ఎంచుకోవాలో తెలియక ఇందుమతి తల తిరిగింది. ఆ దంపతులు ఈ సందిగ్ధావస్థలో ఉండగానే ఒక రోజు సుధీర్ తన మనసులోని మాటను బయటపెట్టాడు. తన చిన్న నాటి స్నేహితుడు, కొలీగ్‌అయిన కుమార్ చెల్లెల్ని చేసుకుంటానని. ఆ అమ్మాయిని చూసి వచ్చారు. లక్షణంగా, ఒద్దికగా, వినయంగా కనిపించింది. ఆర్థికంగా కూడా తమకంటే ఒక మెట్టు పైనున్న వాళ్ళు. వంక పెట్టడానికి ఏమీ లేదు. తాము ఎంచిన సంబంధం కాదన్న అహంకారం అడ్డు వచ్చినా, ఊహ తెలిసాక ఏదీ కావాలని అడగని సుధీర్ కోరికని కాదనలేని ప్రేమతో పెళ్ళిని జరిపించారు. ఏ విషయంలోనూ లోటు కన్పించనివ్వక, ఎంతో ఘనంగా పెళ్ళి చేసారు వాళ్ళు.

ఇందుమతికి మొదట్నించీ ఆడపిల్లలంటే ఎంతో ఇష్టం. తన కడుపున పుట్టిన ఆడపిల్లలేదని ఎప్పుడూ బాధ పడుతుండేది. కోడలొచ్చాక ఆ ముచ్చట కూడా తీర్చుకుందువులే అని మూర్తి ఓదారుస్తుండేవాడు. ఇరుగు పొరుగు ఆడపిల్లల్ని చేరదీసి, వాళ్ళకి రకరకాల అలంకారాలు చేసి, ఆర్టిఫిషియల్ క్లిప్పులు, చెవిరింగులు, చైనులు లాంటి వన్నీ కొని పెడ్తూ తన సరదాలు తీర్చుకొనేది.

కొడుకు పెళ్ళి నిశ్చయమైన దగ్గర్నించీ, కోడల్ని తన వెంట తిప్పుకోవాలని, చూసిన వారంతా అత్తా కోడళ్ళు కాదు, తల్లీ కూతుళ్ళలా ఉన్నారని ఆశ్చర్యపోవాలనీ, తనకొచ్చిన వంటలు, కుట్లు, అల్లికలు కోడలికి నేర్పించాలనీ, ఆదీ, ఇదీ అడుగుతూ కోడలు తన వెంట వెంట తిరుగుతూ ఉంటే చూసి మురిసి పోవాలనీ, ఇలా ఎన్నెన్నో కలలు కంది. నట్టింట్లో కోడలు కళ కళలాడుతూ తిరుగుతుంటే, కంటి నిండా చూసుకోవాలనీ మురిసిపోయింది.

పెళ్ళయిన తర్వాత కోడలు వనజ ఆమె ఊహల మీద చన్నీళ్ళు చిలకరించేసింది. ఎందుకనో అత్తగారితో కలవటానికి అంతగా ఇష్టపడేది కాదు. ఇందుమతి ఎంతగా కల్పించుకొని మాట్లాడినా అంటీ ముట్టనట్లుగా సంభాషణ తుంచేసేది. పోనీ మిత భాషిణి అని సరి పెట్టుకున్నా, ఇరుగు పొరుగు వాళ్ళతో, తన ఫ్రెండ్సు వచ్చినపుడు, సుధీర్ కొలీగ్స్ వచ్చినపుడు ఎంతో కలుపుగోలుగా సరదాగా మాట్లాడేది. అత్తగారంటే భయపడుతుందేమో అనుకుంది ఇందుమతి. అదీ అబద్ధమని తేలిపోయింది. ఒకసారి ఇందుమతి పిన్ని కూతురు వచ్చింది. కోడల్ని పిలిచి, పరిచయం చేసి "కొంచెం టీ పెట్టివ్వమ్మా" అంది. "నాకు తలనొప్పిగా ఉంది, అత్తయ్యా! మీరు పెట్టుకోండి" అనేసి గదిలోనికి వెళ్ళిపోయింది. బంధువు దగ్గర తల కొట్టేసి నట్టయింది. ఉండబట్టలేక సాయంత్రం కొడుకు వచ్చాక జరిగింది చెప్తే, 'పోన్లేమ్మా తనేదో తెలీక మాట్లాడితే పెద్ద దానివి కదా! నువ్వే సర్దుకోవాలి' అని కొట్టి పడేసాడు.

ఆ తర్వాత నుంచీ అత్తగారి నసలు లెక్క చేయడం మానేసింది వనజ. ఏదైనా మాట్లాడితే పుట్టింటి వారితో పోల్చటం, వారి గొప్పలు పదే పదే చెప్పడం, గర్వంగా బిహేవ్ చేయటం, మాటకు మాట ఎదురు చెప్పటం, చేసేది. ఉదయం తొమ్మిదయినా నిద్రలేచేది కాదు. ఏమైనా చెప్పబోతే "చిన్నప్పట్నించే నాకు లేటుగా లేవటమే అలవాటు. పెళ్ళయింది కదా, అని పరాయి వాళ్ళ కోసం నా అలవాట్లు మార్చుకునే అలవాటు అస్సలు లేదు" అని ఖచ్చితంగా చెప్పింది. వనజ జవాబులో పరాయి వారు అనే మాట ఇందుమతి మనసును కత్తిలా కోసింది.

చాలా విషయాలకు సర్దుకుపోతున్నా, కొన్ని

**మేము?!**

విద్యార్థులం మేము
శరణార్థులం కాము
భవిష్యత్తు పురోగతికి
పునాదులం మేము!
వెలకట్టలేని "విజ్ఞానం"
చదువుల మార్కెట్లులో
బాహాటంగా విక్రయించబడుతోంది!
విపణి వీధిలో
ప్రశ్నాపత్రాలు
వేలం వేయబడుతున్నాయి!
ప్రతిభా పాటవాలకు
అగ్ని పరీక్ష జరుగుతోంది
'ధనమూలం ఇదం జగత్' అన్న నానుడి
సార్థకతను సంతరించుకుంటోంది!

– కొణతం వెంకట కృష్ణయ్య



## గుట్టు చప్పుడు

*"అందరూ మనసు విప్పి మాట్లాడాలనుకుంటారు. నిజంగా ఆడది మనసు విప్పి మాట్లాడితే ఎంతమంది అర్థం చేసుకోగలరు? మగవాడు పదిమందితో తనకు సంబంధం వుందని దర్జాగా చెప్పుకుంటాడు. అదే ఆడది పబ్లిగ్గా చెప్పుకుందనుకోండి ఎంత మంది పెద్ద మనసుతో రిసీవ్ చేసుకుంటారు. అందుకే ఆడది ఎప్పుడూ గుట్టు చప్పుడు చేయకుండా గుట్టుగానే వుండాలంటాను" అంటూ, సరికొత్త ఫిలాసఫీని చెబుతోంది రాణి.*

*(ఎవరు కాదన్నారు?)*

విషయాలు తన కొడుకు దృష్టికి తేక తప్పలేదు. "నీకు రాను రాను చాదస్తం ఎక్కువైపోతుందమ్మా, వనజకి ఏమన్నా చెప్తే తనకి కోపం. నీకు చెప్తే నీకు కోపం. చిన్న దాన్ని కదా అనుకొని రాజీపడలేదు వనజ. పోనీ పెద్ద దాన్ని కదా సర్దుకుపోతే ఏం పోయింది, అని నువ్వు అనుకోవు. ఎటూ చెప్పలేక నాకు తల ప్రాణం తోకలోకి వస్తోంది. అందుకే దీనికొక పరిష్కారం త్వరలోనే ఆలోచిస్తాను" అంటూ బయటకు వెళ్ళిపోయాడు.

కొడుకు ఆలోచిస్తానన్న పరిష్కారం ఏమై వుండవచ్చో లీలామాత్రంగా స్ఫురించిన ఇందుమతికి గుండెల్లో గునపం గుచ్చినట్లయింది. అప్పటి నుండీ మనస్సంతా ఆవేదనతో పిండినట్లయింది. ఏ సందర్భమైతే కల్లో కూడా రాకూడదని వెయ్యి దేముళ్ళకి మొక్కుకుందో, వాస్తవంలోనే ఆ సందర్భం వచ్చింది.

ఆ రాత్రి భోజనాలయ్యాక తల్లిని, తండ్రిని సమావేశపరచి, "నాన్నగారూ, నా పెళ్ళయిన దగ్గర్నుంచీ అమ్మకీ, వనజకీ అంతగా పడటం లేదు. దానికి కారణాలేమిటన్నది ఇపుడు తర్కించుకోవటం అనవసరం. ఈ చిన్న చిన్న తగవులే చిలికి గాలి వాన అయితే మిగిలేది పగిలిన హృదయాలు మాత్రమే. అంతవరకూ రాక ముందే సరియైన నిర్ణయం మనల్ని పూర్తిగా విడిపోకుండా ఆపుతుంది. కలిసి ఒకే ఇంట్లో ఉంటూ ఒకరికొకరం దూరం అయిపోవడం కన్నా, దూరంగా ఉంటూ మనసుల్ని దగ్గర చేసుకోవటమే మంచిదనిపించింది. అందుకే మా ఆఫీసుకి దగ్గర్లోనే నేనొక ఇల్లు చూసుకున్నాను. రేపు మంచిదట. మీ ఇద్దరూ వచ్చి మీ చేతుల్తో పాలు పొంగిస్తే గౌరవంగా ఉంటుంది. ఏమంటారు నాన్నగారూ?" అని అన్నాడు.

దుఃఖంతో పూడుకు పోయిన గొంతుని వెంటనే పెగల్చలేక పోయాడు మూర్తి. "చెప్పవలసిందంతా చెప్పావు. నీ నిర్ణయాన్ని మాకు చెప్పావు గానీ, మా నిర్ణయాన్ని నీవు అడగలేదు కదా సుధీర్! నేనే మనగలను. నీ ఇష్టం." అంతకంటే మాటలు రాలేదు మూర్తి గొంతుదాటి.

ఊహించిన విషయమే అయినా, ఆ ఊహ వాస్తవం అయ్యేసరికి తట్టుకోలేకపోయింది ఇందుమతి.

"ఒరే చిన్నా నిన్నెంత అపురూపంగా పెంచాంరా. ఇంకా పిల్లలు పుడితే నీకు పెద్ద చదువులు చదివించి, ఉన్నత స్థానంలోకి తేలేమేమో అని, నీ ఒక్కడినే మా కంటి వెలుగుగా చేసుకొని మా సర్వస్వం దారపోసి నిన్నీస్థితికి తెచ్చాం. ఈ రోజు నీ భార్య కారణంగా మాకింత శిక్ష వెయ్యటం నీకు భావ్యం కాదురా! అబద్ధం అని చెప్పరా! ఇదంతా అబద్ధం అని చెప్పు. ఇక నుంచీ మీ ఇష్ట ప్రకారమే ఉండండి. మీరు చెప్పినట్టే నేను వింటాను. చిన్నా నువ్వు దూరమైతే నేను భరించలేనురా!" హిస్టీరిక్‌గా మారిపోయింది ఇందుమతి.

కుమిలి కుమిలి ఏడుస్తున్న ఇందుమతిని ఓదార్చడం మూర్తికి అసాధ్యమే అయింది.

ఆ మర్నాడు సామాన్లు సర్దుకొని, బయలుదేరారు. ఇందుమతి తన గదిలోంచి బయటకు రాలేదు. మూర్తి నచ్చ చెప్పబోతే "నా శరీరంలో ఒక భాగాన్ని కోసిమ్మన్నా, ఆనందంగా కోసి ఇద్దును. కాని నా హృదయాన్ని కోసి వేరు పెట్టడం నాతరం కాదండీ. నేను రాలేను. వాళ్ళని వెళ్ళిపొమ్మనండి" ఆవేదనగా చెప్పింది. చేసేదేం లేక మూర్తి వాళ్ళని క్రొత్త ఇంటిలో దిగవిడిచి వచ్చాడు.

ఆ తర్వాత ఇందుమతి పరధ్యానంగా తయారయింది. ఇరుగు పొరుగు వాళ్ళ సూటీ పోటీ పరామర్శలు భరించలేక ఎంతో అవసరమైతేనే తప్ప బయటకు రావటం మానుకుంది. మూర్తి గుర్తు చేసి బలవంత పెడ్తే తప్ప భోజనం చెయ్యదు. రాత్రిళ్ళు పడుకోదు. సుధీర్ ఫొటోలు చూస్తూ కాలం గడుపుతుంది. పెద్దయి, ఉద్యోగం వచ్చాక కూడా తనకిష్టంలేని చొక్కా కూడా తొడగని కొడుకు, ఈనాడు ఇలా చెయ్యటం తట్టుకోలేక పోతోంది ఆ తల్లి మనసు.

ఇంచుమించు నెలరోజుల తర్వాత ఇందుమతికి ఒక రిజిష్టరు లెటరు వచ్చింది. ఎడ్రసు చూసింది, చిరపరిచితం. సుధీర్ దగ్గర్నించి, దాన్ని చూసిన వెంటనే మనసు మండి పడింది. కాని తల్లి హృదయం ఆనందంతో పొంగింది. గబగబా చించింది. లోపల చాలా పెద్ద ఉత్తరం.

"అమ్మా!" అన్న సంబోధన చదివి తన కొడుకే ఎదురుగా నిలబడి అమ్మా అని పిలిచినట్టనిపించి ఉత్తరాన్ని గుండెలకు హత్తుకుంది.

అమ్మా,

నిన్నెంతగానో బాధపెట్టిన నన్ను ముందుగా క్షమించమ్మా.... ఆ చిన్న వాక్యానికే ఆ తల్లి మనసులోని ఆవేదన చేత్తో తీసి వేసినట్టనిపించింది. ఆనందంతో మసక బారిన కళ్ళను తుడుచుకొని చదవడం కొనసాగించింది.

ఈ ఉత్తరం చదివే ముందు మనసు ప్రశాంతంగా ఉంచుకొని చదువమ్మా. నీ కడుపున పుట్టిన పిల్లవాడు ఈ నాడు నీ ఎదురుగా నిలబడి నా తప్పొప్పుల్ని వేలెత్తి చూపిస్తున్నాడే అని కోపం తెచ్చుకోక, కేవలం ఒక స్నేహితుడు ఆత్మీయంగా



## అర్థాలే వేరులే

*అక్షయ్‌తో ఈమధ్య స్నేహం చేసిన వాళ్ళల్లో కరిష్మా ఒకతె. అక్షయ్‌కి ట్వింకిల్‌తో పెళ్ళయినా తన మనసు అక్షయపాత్ర లాంటిది అంటున్నాడు. కరిష్మా మాత్రం కేవలం అభిషేక్‌ని రెచ్చగొట్టడానికే ఇలా చేస్తోందంటున్నారు. (ఆడవారి చేతలకు అర్థాలే వేరులే! అనుకోవాలి.)*

రాసిన ఉత్తరం అనుకొని చదువు.

నా పెళ్ళయిన దగ్గర్నించీ నువ్వెంత అసంతృప్తి పడుతున్నావో నాకు తెలుసు. మేం వెళ్ళిపోయిన ఈ నెల రోజులు నువ్వనుభవించిన గుండె కోత ఎంతటిదో నాకు తెలుసు. ఎందుకంటే ఆ గుండెలోనే నేనున్నాను కదమ్మా! ఈ నేను లోనే వనజ కూడా ఒక భాగమే. నాకు తెలుసు వనజ పేరెత్తితే నీకు చాలా కోపం వచ్చింది కదూ!. కాని ఈ సంవత్సరంలో నీకు అర్థమైన వనజ వేరు. అసలు వనజ వేరు. ఈ నెల రోజుల్లో నిన్ను నువ్వు ఆత్మ పరిశీలన చేసుకొని, నీ మనస్సనే అద్దంలో నిన్ను నువ్వు చూసుకొని ఉంటే, వనజే కన్పించేదమ్మా! అర్థం కాలేదు కదూ! ఒక్కసారి నీ పెళ్లైన కొత్త రోజులు గుర్తుకు తెచ్చుకో. నాన్నమ్మతో నీ ప్రవర్తన ఎలా ఉండేదో ఆలోచించు. ఈనాడు నేను ఈ ఇంటి నుండి వేరైపోతే నీకు నాన్నగారైనా తోడున్నారు. కాని ఆనాడు ఒక్కగా నొక్క కొడుకు దూరంగా వెళ్ళిపోతుంటే.... కనీసం ఓదార్చడానికైనా ఆమెకెవరూ లేరు. నేను వచ్చేస్తున్నపుడు నువ్వొక మాటన్నావు. మాసర్వస్వం ధార పోసి నిన్నింతటి వాణ్ణి చేశాము అని. అది నూటికి నూరు పాళ్ళు నిజం. కాని ఇదే నిజం నాన్నమ్మకీ వర్తిస్తుంది కదమ్మా! చిన్న వయసులో భర్త పోయి, దాయాదులు మోసం చేస్తే ఆస్తి సర్వస్వం పోయి, చేతిలో నెలల పిల్లవాడితో మిగిలిపోయిన ఒక వితంతు యువతి; ఆనాటి సామాజిక పరిస్థితులు, మూఢ నమ్మకాల్ని కట్టుకొని, ఆ పసిగుడ్డుని పెంచి పెద్ద చేసి, ఒక యోగ్యుడైన పౌరునిగా మలచడానికి ఎన్ని కష్టాలు పడి ఉంటుందో నువ్వెపుడైనా ఆలోచించడానికి ప్రయత్నించావా, అమ్మా! అయితే ఇదంతా వ్రాస్తున్నానని నిన్నేదో తప్పు పడుతున్నానని అనుకోకు. జరిగిన దాంట్లో నీ తప్పేగానీ, నాన్నమ్మ తప్పు ఏమీ లేదని కూడా నేననను. తప్పకుండా ఆమె నిన్ను సాధించి వుండవచ్చు. అసలు అత్త కోడల్ని సాధించడం, కోడలు అత్తని ఆడిపోసుకోవడం ఇదంతా ఏంటో తెలుసా! ఇద్దరూ వేరే వేరు పరిస్థితులలో పుట్టి పెరుగుతారు. వారి వారి జీవన పరిస్థితులు, చుట్టూ ఉండే వాతావరణం వేరుగా ఉంటుంది. వివాహం తరువాత ఇద్దరూ ఒకే ఇంట్లో కలిసి జీవించవలసి రావటంతో ఎవరి అస్తిత్వం వారు కాపాడుకోవటానికి చేసే ప్రయత్నమే ఈ అత్తా కోడళ్ళ తగవులు, కీచులాటలు.

నాన్నమ్మ పుట్టి పెరిగిన పరిస్థితులు వేరు. ఆమె సమాజంతో ఎన్నో సంఘర్షణలు, సాధింపులు, అనుభవించిన మనిషి. ఆమె మాటలు చేతలు అర్థం చేసుకోవటానికి ప్రయత్నించిననాడు అవి సాధింపుల లాగా కాకుండా, సమాజంలోని అనుభవాల ద్వారా అబ్బిన స్వభావంగా అర్థం అయివుండేది. ఏ సమస్యనైనా మన దృష్టితో కాకుండా, ఎదుటి వారి దృష్టితో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించిన నాడు మనిషికీ, మనిషికీ మధ్య తగవులే ఉండవు కదమ్మా!

అనుకోకుండా ఒక రోజు నాన్నగారి డైరీ చదవటం సంభవించింది. తల్లికి ఎదురు చెప్పలేక, భార్యని సమాధాన పరచలేక ఒక కొడుకుగా, ఒక భర్తగా అతనెంత వేదనకి గురి అయ్యారో తెలుసుకున్నాను. అందుకే సాహసించి ఈ నాటక మాడాను. ఇందుకు వనజ ఎంత మాత్రం ఒప్పుకోలేదు. అత్తగారి మనసు బాధ పెట్టలేనంది. అంతా మన మంచికే అని నచ్చ చెప్పాక ఒప్పుకుంది. అమ్మా! నాన్నమ్మకి నెలకు కావలసినంత డబ్బు పంపుతున్నాము. కాని ఏ మనిషికైనా కావలసింది డబ్బే కాదు కదా! తమ ఆత్మీయుల మధ్య కాలం గడపటమే కావాలి. ఈ మధ్య నాన్నమ్మ దగ్గరికెళ్ళాము. ఆవిడ కూడా చేజార్చుకున్న స్వర్గం గురించి ఎంతగానో మధన పడింది, కోడల్ని సాధింపుల ద్వారా కాకుండా ఆప్యాయతతో, ప్రేమతో కలుపుకోవాలన్న నిజం గుర్తించింది.

ఇదంతా నీ కొడుకుగా, నీ కన్నా చిన్నవాడిగా నీకేదో బుద్ధి చెప్పాలని చేసింది కాదమ్మా! కేవలం మన మనసులలోని అంతర్గతంగా ఉన్న ఆప్యాయతల్ని, ప్రేమల్ని ఏవిధమైన కల్మషం లేకుండా పంచుకుందామనే. నేను తప్పు చేసినట్లుగా నీకనిపిస్తే నన్ను మనస్ఫూర్తిగా క్షమించు.

నీకిన్నాళ్ళూ నేను ప్రేమించిన అమ్మాయిని, నా ఇష్టం మీద పెళ్ళి చేసుకున్నాననే బాధ ఉంది కదా! అమ్మా మొదటి సారిగా వనజని చూసినపుడు, ఆమె భావాలు, ఆదర్శాలు ఏమిటో తెలుసుకున్నప్పుడు నాకు మొట్ట మొదటిసారిగా ఏమనిపించిందో తెలుసా! నాకు తగిన భార్య అనే ఆలోచన కన్నా ముందుగా ఆమె నీకు తగిన కోడలు అనిపించింది. మనం కలకాలం కలిసే వుండాలంటే ఆమే తగిన ఇల్లాలనిపించింది. నీకు తెలుసుగా వనజకి చిన్నపుడే తల్లిపోయింది. నీవెలాగు కోడలిలో కూతుర్ని చూడాలనుకున్నావో, ఆమె కూడా అత్తలో తల్లిని చూడాలని కలలు కంది. అయితే మనము కలకాలం కలిసి ఉండాలంటే ఈ చిన్న అనుభవం తప్పనిసరి అనిపించింది. జ్వరం తగ్గాలంటే చేదు మాత్ర మింగడం తప్పని సరికదా! నాన్నగారు కూడా నా ప్లాన్‌కి సరే అన్నారు. అమ్మా! మరొకసారి మరీ మరీ చెప్తున్నాను నేను చేసింది తప్పైనా కూడా నన్ను మనస్ఫూర్తిగా క్షమిస్తావు కదూ!

ఈ ఉత్తరం పోస్టు చేసిన దగ్గర్నించీ నేను, వనజ ఫోన్ దగ్గరే కూర్చొని ఉన్నాం. ఫోన్ నెంబరు క్రింద వ్రాస్తున్నాను. నువ్వు వెంటనే ఫోన్ చేస్తే నీ కోపం పోయినట్లుగా భావిస్తాను.

నీ సుధీర్.

ఇందుమతి కన్నీళ్ళతో ఉత్తరం ముద్దగా తడిచిపోయింది. మనసులోని మాయతెరలు కరిగిపోయి, కన్నీళ్ళ రూపంలో బుగ్గల మీద నుండి జారి పడుతున్నాయి. ఎంతో ఉన్నతంగా ఎదిగిపోయిన తన కొడుకుని తలుచుకొని ఆ తల్లి హృదయం ఆనందంతో పొంగిపోయింది. నెంబరు డయల్ చేసింది. రింగవగానే అమ్మా! అత్తమ్మా అనే పిలుపులు కలగలిసిపోయి, ఎంతో శ్రావ్యంగా ఆమె చెవులకు సోకాయి. ఆమె గొంతు ఆనందంతో పూడుకుపోయింది. ఆమె కళ్ళు ఆనంద బాష్పాలతో మసక బారాయి. ఆమె చేతులు ఉద్వేగంతో వణికిపోతున్నాయి.

"వనజా! సుధీర్ కలిసుందాం రండి" ఇంతకు మించి ఆమె గొంతు పలకలేకపోయింది. కాని హృదయం మాత్రం ఆగకుండా మాట్లాడుతూనే ఉంది.

❋



**నీ కౌగిలిలో తలదాచి**

నటననేది కేవలం సినిమాలకే పరిమితం అంటూ టప్పాలు కొట్టిన కరీనా, యంగ్ క్రేజీ హీరో హృతిక్‌తో పబ్లిక్ ఫంక్షన్స్‌లో గాఢంగా కౌగిలించుకోవడం మొదలు పెట్టింది. పైగా ఇలా "హృతిక్‌తో వుండటం చూస్తే అనవసరంగా లింకులు పెడతారు అదే భయంగా వుంది" అంటూ బుంగమూతి పెడుతోంది. (మరదే సినిమా తెలివి తేటలంటే)